ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 3, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

## వీధి కుక్కల దాడితో బాలుడికి గాయాలు



ఎల్లారెడ్డిపేట జూలై 2 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని సేవాలాల్ గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ రవి కుమారుడు మనోజ్ నాలుగు సంవత్సరాల బాలుడు ఇంటి ఆరు బయట ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా వీధి కుక్కల వచ్చే దాడి జరిగింది దాడిలో గాయపడిన బాలుని ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాలుడికి చికిత్స అందిస్తున్నారు.



# ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందించాలి
- రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో జాప్యానికి తావు ఉండకూడదు
- ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై-2 ప్రజా జ్యోతి;ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించక పోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

- పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్ - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం



## వేములవాడలో జరిగే మున్నూరుకాపు మొదటి వార్షికోత్సవకు ప్రభుత్వవిప్ ,నుఆహ్వానించినజిల్లాఅధ్యక్షుడుబొప్పదేవయ్య



వేములవాడ,జులై,02:ప్రజాజ్యోతి. ఈ నెల 7వ తేదీ మంగళవారం రోజున వేములవాడ లో జరిగే మున్నూరు కాపు సంఘం తెలం గాణ మొదటి వార్షికోత్సవం సం దర్భంగా యేర్పాటు చేసిన ము న్నారు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సమావేశం మరి యువార్షికోత్సవసంబ రాలఉత్సవా లలోముఖ్యఅ తిథిగాప్రభుత్వ విప్ వేముల వాడ శాసన సభ్యు లు ఆది శ్రీనివాస్ ఆహ్వానించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులురాజన్నసిరిసి ల్లపదాదికారులు. ఈ కార్యక్రమం లో సి రిసిల్ల మున్నూరు కాపు మాజీ అ ధ్యక్షులు గడ్డంనర్సయ్య,

## అక్రమ ఇసుక రవాణా..ముగ్గురు అరెస్ట్.. ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరిక



వీణవంక, జూలై 2(ప్రజాజ్యోతి ) వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేశారు.ఎస్సై ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ నుంచి తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందనే నమ్మదగిన సమాచారం అందడంతో దాడి నిర్వహించామన్నారు . తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, వాటి డ్రైవర్లు, యజమానులను

# పశువులకు లంపీ వైరస్ నిరోధక టీకాలు వేయించిన సర్పంచ్

**ఇల్లంతకుంట జూలై 2 ప్రజజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి చింతకుంటపల్లె గ్రామంలో రైతుల పశు సంపదను రక్షించే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్ గురువారం రోజు పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక ఆధ్వర్యంలో గ్రామంలోని ఆవులు, లేగదూడలకు ఉచితంగా లంపీ వైరస్ నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రడం లక్ష్మి ప్రవీణ్ మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య పరిరక్షణ రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో ముఖ్యమని, ప్రతి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పశు వులకు టీకాలు వేయించుకున్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన పశుసంవర్ధక శాఖ డాక్టర్ పూర్ణచంద్రిక ఉపసర్పంచ్



ఒరుపుల లక్ష్మణ్ మరియు వార్డు సభ్యులు పత్రిఅంజయ్య దాసరి ఎల్లయ్య రడం బాబాయి ముద్దల అజయ్ పంచాయితి కార్యదర్శి సతీష్ ఆరిఫ్ సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడలోజరిగేమున్నూరుకాపు మొదటివార్షికోత్సవకు ప్రభుత్వవిప్ ,నుఆహ్వానించినజిల్లాఅధ్యక్షుడుబొప్పదేవయ్య



**వేములవాడ,జులై,02:ప్రజాజ్యోతి.** ఈ నెల 7వ తేదీ మంగళవారం రోజున వేములవాడ లో జరిగే మున్నూరు కాపు సంఘం తెలం గాణ మొదటి వార్షికోత్సవం సం దర్భంగా యేర్పాటు చేసిన ము న్నారు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సమావేశం మరి యువార్షికో త్సవసంబ రాలఉత్సవా లలోముఖ్యఅ తిథిగాప్రభుత్వ విప్ వేముల వాడ శాసన సభ్యు లు ఆది శ్రీనివాస్ ఆహ్వానించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులురాజన్నసిరిసి ల్లపదాదికారులు. ఈ కార్యక్ర మం లో సి రిసిల్ల మున్నూరు కాపు మాజీ అ ధ్యక్షులు గడ్డంనర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి వరాల. దేవయ్య,జిల్లా ఆర్గానైజింగ్, సెక్రటరీ ,ఎర్రం. మల్లయ్య,జిల్లాకార్యవ ర్గసభ్యులుగోలితిరుపతి నియోజకవర్గం పటేల్ సం ఘము అధ్యక్షులుసారా. శ్రీనివాస్,మాజీఅధ్యక్షులు, వెలిచాల. మల్లేశం,తదితరులుపాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో గర్ల్ చైల్డ్ అవేర్నెస్ కార్యక్రమం

**ఇల్లంతకుంట జూలై 2 ప్రజజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింకంపేట ఆదర్శ పాఠశాలలో గురువారం రోజు గర్ల్ చైల్డ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలను ఉద్దేశించి,సఖి కేంద్రం గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ గురించి,సమాజంలో వారు వ్యవహరించాల్సిన తీరును మరియు సామాజిక మాధ్యమాల దుర్వినియోగం గురించి డి హబ్ జెండర్ స్పెషలిస్ట్ దేవిక, అర్చన, ఐసిడిఎస్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గగన్, సఖి సెంటర్ కేసు వర్కర్ కవిత విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంజయ్య మాట్లాడుతూ పిల్లలు చెడు దారిలో వెళ్లకుండా ఇది చాలా ఉపయోగపడ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాలకు సకాలంలో చికిత్స అవసరం

--ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్

– డాక్టర్ పి. ప్రకాష్, యశోద హాస్పిటల్




కరీంనగర్ టౌన్ జులై 2 (ప్రజా జ్యోతి ) రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే బ్రేక్యల్ ప్లెక్సస్ (చేతి నరాల )గాయాలకు సకాలంలో చికిత్స అందిస్తే బాధితులు తిరిగి సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని యశోద ఆస్పత్రి హైటెక్ సిటీ బ్రాంచ్ ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్ డాక్టర్ పి. ప్రకాష్ తెలిపారు. గురువారం నగరం లోని యశోద ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేతికి కదలికలు, స్పర్శను అందించే నరాలు దెబ్బతినడాన్ని బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజురీగా పేర్కొన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన ప్రమాదాల్లో యువత ఎక్కువగా ఈ సమస్యకు గురవుతున్నారని చెప్పారు. చేతిలో కదలికలు లేకపోవడం, స్పర్శ కోల్పోవడం, భుజం, మోచేయి పనిచేయకపోవడం లేదా చేయి పూర్తిగా నిర్వీర్యమవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అయితే చాలామంది సరైన నిపుణులను సంప్రదించకుండా ఆలస్యం చేయడం, కేవలం ఫిజియోథెరపీతోనే కాలం గడపడం వల్ల చికిత్స ఫలితాలు తగ్గిపోతాయని హెచ్చరించారు. దెబ్బతిన్న నరాలను కలపడం, నర్వ్ ట్రాన్స్ఫర్, మసిల్ ట్రాన్స్ఫర్, టెండన్ ట్రాన్స్ఫర్ వంటి ఆధునిక శస్త్రచికిత్సల ద్వారా చేతి పనితీరును గణనీయంగా పునరుద్ధరించవచ్చని తెలిపారు. గాయం తీవ్రతను బట్టి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చేతికి కదలికలు, స్పర్శ తిరిగి వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయని పేర్కొన్నారు. బ్రేక్యల్ ప్లెక్సస్ గాయాల లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన బ్రేక్యల్ ప్లెక్సస్ సర్జన్ను సంప్రదించి తగిన వైద్యం పొందాలని ప్రజలకు సూచించారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించిన ఏద్దండి నర్సింహా రెడ్డి



**ముస్తాబాద్, జులై 2 (ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ముస్తాబాద్ పట్టణంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలిసి తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సవరణలు చేసుకోవాలని, కొత్తగా అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, అనర్హుల పేర్లు తొలగించేందుకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, బూత్ బాధ్యులు నర్సింహా రెడ్డి, పార్టీ నాయకులు జహంగీర్తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ నియామకం



గంభీరావుపేట జులై 2 ( **ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా బుధవారం టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నిమ్మాల తిరుపతి గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మిమ్మల్ని తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, తన నియమాకానికి సహకరించిన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, పిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుం జయం ,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంధీబాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. మరియు రానున్న రోజులలో మండల అభివృద్ధి కోసం కార్యకర్తల తో కలిసి పని చేస్తానని తెలిపారు.

## ధర్మారం మినీ గురుకులంలో ఖాళీ సీట్లకు ప్రవేశాలు



ధర్మారం,జూలై 2 ( ప్రజా జ్యోతి):ధర్మారం మండలంలోని టీజీటి డబ్ల్యూ ఆర్ఈ ఐఎస్ మినీ గురుకులం (బాలికలు)లో 2026--27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ప్రవేశాలు ప్రారంభమైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత జక్కని ఒక ప్రకటనలో తెలిపా రు. పాఠశాలలో 1వ తరగతిలో 15,2వ తరగతిలో 10, 3వ తరగతిలో 4,4వ తరగతిలో 3,5వ తరగతిలో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్టీ (షెడ్యూల్డ్ ట్రైబ్) బాలికలు మాత్రమే ఈ ప్రవేశా లకు అర్హులని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థినుల తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా పాఠశాలను సంప్రదించి, అవసరమైన ధ్రువపత్రాలతో ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలత జక్కని విజ్ఞప్తి చేశారు.

## ఎల్ఓసిమంజూరుచేసినరాష్ట్ర ప్రభుత్వవిప్ఆదిశ్రీనివాస్



వేములవాడ,జులై,02:ప్రజాజ్యోతి.వేములవాడఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలోకథలాపూర్,మండలానికి చెందిన తీపిరెడ్డి చిన్నారెడ్డి అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల ఎల్ ఓ సి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకయ్యకుంట శివారులో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



ముస్తాబాద్, జులై 2 ( ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం వెంకయ్యకుంట శివారులో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో–ఆప్షన్ సభ్యులు సర్వర్ పాషా, సహాయ ఇంజనీర్ విష్ణు తేజ, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాలువాతో ఘన సన్మానం అందుకున్న నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు



ముస్తాబాద్, జులై 2 ( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన గజ్జెల రాజును శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి గజ్జెల రాజును అభినందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని గజ్జెల రాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత యోగ శిబిరాలను నిర్వహిస్తున్న జిల్లా కో–ఆర్డినేటర్ యేలిగేటి కృష్ణ తెలిపారు



గంభిరావుపేట జులై 2 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేజీ టు పీజీ ప్రాంగణంలో 2026 జులై 3 (శుక్రవారం) నుండి జులై 7 (మంగళవారం) వరకు ప్రతిరోజూ ఉదయం 5:30 గంటల నుండి 7:00 గంటల వరకు ఉచిత యోగ శిబిరం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ యోగ శిబిరంలో బీపీ, షుగర్, ఊబకాయం (ఒబెసిటీ), మోకాళ్ల నొప్పులు, నడుము నొప్పులు, తదితర అనా రోగ్య సమస్యలను యోగాభ్యాసం ద్వారా నియంత్రించుకునే విధానాలపై ఉచిత శిక్షణ అందించబడుతుంది. కోటి సూర్య నమస్కారాల "ప్రపంచ రికార్డు స్థాపనలో మన గ్రామం కూడా భాగస్వామి అవుదాం" అనే లక్ష్యంతో గ్రామంలోని ప్రతి వార్డు నుండి మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు అందరూ ఈ ఉచిత యోగ శిబిరంలో పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కో–ఆర్డినేటర్ యేలిగేటి కృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ విజయవంతం చేసి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లుగారి నర్సగౌడ్ ,యోగా శిక్షకుడు పెరిమెల్లి దేవయ్య,కరాటే మాస్టర్ విక్రమ్, మార్నింగ్ వాకర్స్ మిత్రులు సుంకోజు రమేష్,దేవసాని కృష్ణ,కామిడి సంజీవ రెడ్డి,నాగరాజు, దోసల శంకర్,ప్రకాష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**– ప్రభుత్వ నిబంధనల మేరకు సేవలు అందించాలి**

**– రిజిస్ట్రేషన్లు, లైసెన్సుల జారీలో జాప్యానికి తావు ఉండకూడదు**

**– ఆర్టీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి జులై–2 ప్రజా జ్యోతి:ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఆర్టీవో కార్యాలయంలో ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా బుక్ అవుతున్న స్లాట్లు, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్లు, ఇతర సేవల జారీ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా అన్ని సేవలను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అందించాలని, సేవల అందింపులో ఎలాంటి జాప్యం, అక్రమాలకు తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ప్రతిరోజు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలు అధిక సమయం వేచి ఉండకుండా వారి పనులను సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం తాజాగా సవరించిన మార్కెట్ విలువల ప్రకారం, ప్రతి రిజిస్ట్రేషన్‌ను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సేవలకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించాలని, కార్యాలయాల్లో ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది, ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

**– మండల అధ్యక్షుడు మునిగేలా రాజు**



తంగళ్లపల్లి జులై 2 (ప్రజా జ్యోతి) తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మునిగేలా రాజు తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకత్వానికి ,ప్రజాప్రతిని ధులకు, కార్యకర్తలకు,అభిమానులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పీసీసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,మండల మాజీ ప్రెసిడెంట్ టోనీలకు ధన్యవాదములు తెలిపిన రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చెప్పారు. పార్టీ బలోపే తమే తన ప్రధాన లక్ష్యమని,మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్తతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయ కులు,కార్యక ర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అధిష్టానం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మునిగేలా రాజు తెలిపారు.

# రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం: నూగిల్ల మల్లయ్య

## – 29వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటన



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 2 ప్రజా జ్యోతి;**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య గురువారం 29వ వార్డులోని ఎస్ఆర్ఆర్ ఫైర్‌వర్క్స్ గల్లీ, వైష్ణవి కాలనీ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజని కృష్ణమూర్తి, స్థానిక ప్రజలు చైర్మన్‌ను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం శానిటేషన్ పనులను పరిశీలించిన చైర్మన్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రజలు ఇంటి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి విజిల్ వాహనానికి అందజేసి సహకరించాలని కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో 29వ వార్డులో రూ. 1.70 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలతో పాటు పలు అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. వైష్ణవి కాలనీలోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండటంతో పందులు, దోమలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. ప్లాట్ యజమానులు తమ స్థలాలను వెంటనే శుభ్రం చేసుకోవాలని, లేనిపక్షంలో మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజని కృష్ణమూర్తి, వార్డు అధికారులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పులిపాక రాజు, జవాన్ కర్ణకర్, ఎలక్ట్రీషియన్ పులిపాక నరేష్, వాటర్ సప్లై లైన్‌మెన్ ఆనంద్, మున్సిపల్ సిబ్బంది బోరగల్ల శుక్ల, సాతురి రాజు, కనుకుంట్ల సరితతో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక కృషితో రూ.4.20 కోట్లతో వేములవాడ పట్టణంలో డ్రైనేజీ, సిసి రోడ్ల పనులు : మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## – 13వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

## – పార్టీలకు అతీతంగా పట్టణాభివృద్ధే మా లక్ష్యం

**వేములవాడ,జులై,02:ప్రజాజ్యోతి.** పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో శరవేగంగా జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఆయన, ఇంజినీరింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, కృషితో పట్టణ సమగ్ర అభివృద్ధికి రూ. 4 కోట్ల 20 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతోనే ప్రస్తుతం పట్టణంలో డ్రైనేజీ పనులు, సిసి రోడ్ల పనులు చేపడుతున్నట్లు వివరించారు.



రాజకీయాలు, పార్టీలకు అతీతంగా వేములవాడను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ టీఓ అన్వేష్, నాయకులు సాయిని అంజయ్య, మూడపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా..ముగ్గురు అరెస్ట్.. ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరిక



**వీణవంక, జూలై 2(ప్రజాజ్యోతి )** వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి, వారిపై కేసు నమోదు చేశారు. ఎస్సై ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, పోతిరెడ్డిపల్లి ఇసుక క్వారీ నుంచి తెల్లవారుజామున అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందనే నమ్మదగిన సమాచారం అందడంతో దాడి నిర్వహించామన్నారు . తనిఖీల్లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, వాటి డ్రైవర్లు, యజమానులను అదుపులోకి తీసుకున్నామని, అరెస్టైన వారిలో పోతిరెడ్డిపల్లికి చెందిన పి. సాయికృష్ణ (25), నాగపూరి అ-రవింద్ (25), జీల పర్శరాములు ఉన్నారన్నారు . వీరి వద్ద నుంచి టి ఎస్ 02 ఇ వై 6313, టి ఎస్ 25 టీ 2958, టి ఎస్ 02 ఇ జి 7251 నంబర్ల వాహనాలతో పాటు నంబర్ లేని మహీంద్రా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు .నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు . ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఇ సందర్భంగా ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ కు ఘన సన్మానం



**గంభీరావుపేట జూలై 2 (ప్రజా జ్యోతి);** గంభిరావు పేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియామకమైన నర్మల గ్రామానికి చెందిన నిమ్మల తిరుపతి గౌడ్ నీ మండల కాంగ్రెస్ నాయకులు గురువారం రోజున తెలంగాణ స్తూపం వద్ద తిరుపతి గౌడ్ కి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి టపాసులు పేల్చి స్వీట్లు పంచి సంబరాలు జరిపి. శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు యెల్లె బాలకృష్ణ, దమ్మ శ్రీనివాస్ రెడ్డి,మెహమ్మద్ అక్బర్ ఖాన్, గోపగారి లక్ష్మి నారాయణ, శివంది దేవేందర్,బంగ్లా రాజు గౌడ్, అక్కపల్లి బాలయ్య, దేశెట్టి రాజ శేఖర్, టేకుమల్ల ప్రవీణ్, లక్కంపల్లి బాబు కొక్కు మల్లయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సబ్సిడీలో కంది వితనలు

**ఇల్లంతకుంట జూలై 2 ప్రజజ్యోతి** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వ్యవసాయ శాఖ వారిచే కంది విత్తనాలు సబ్సిడీలో అందజేస్తునట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి గురువారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విత్తనాలు కావలసిన రైతులు తమవెంట పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డు వ్యవసాయ అధికారి కార్యాలయంలో జతపరిచి విత్తనాలు తీసుకోగలరని నాలుగు కిలోల బ్యాగు కు 400 చెల్లించాలని తెలిపారు

# ద్వాదశ దిన కర్మలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జులై,02:ప్రజాజ్యో తి.** వేములవాడ పట్టణ పరిధిలోని శత్రాజ్పల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ స్వామి తండ్రి,1 వార్డు కౌనిల్సరు సంగ హనుమవ్వ భర్త సంగ లచ్చయ్య ద్వాదశ దిన కర్మలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుల్కాం. రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్, రొండి. రాజు,ఆత్మ చైర్మన్ ముకుందా రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్, నరాల. శేఖర్,కౌన్సిలర్ లు తోట. రాజు, కొక్కుల.రాజు, అన్నారం. శ్రీనివాస్, రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సోయినేని. కరుణాకర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రైతు ఎద్దు మృతి..

## – విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం



ధర్మారం,జూలై2 (ప్రజాజ్యోతి న్యూస్): మండలంలోని బుచ్చయ్యపల్లి గ్రామ శివారులో ట్రాన్స్‌ఫార్మర్ కింద ఉన్న గద్దె కూలిపోవడంతో విద్యుత్ వైర్లు లూజ్‌గా వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఈ లూజ్ విద్యుత్ వైర్లు తగలడంతో రైతు మిట్ట చంద్రయ్యకు చెందిన విలువైన ఎద్దు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయానికి ఆధారమైన ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుచ్చయ్యపల్లి గ్రామ సర్పంచ్ నేరెళ్ల వంశీక నరేష్ మాట్లాడుతూ, గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే ఘటనపై విచారణ చేపట్టి బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించడంతో పాటు, గ్రామంలో విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు తీసుకోవాలని సర్పంచ్ నేరెళ్ల వంశీక నరేష్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ వ్యవస్థను సురక్షితంగా మార్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్ఐ ఆకుతోట వెంకన్నకు ఘన సన్మానం



ధర్మారం,జులై 2 (ప్రజాజ్యోతి): ధర్మారం మండలంలో కానిస్టేబుల్‌గా పోలీస్ సేవలను ప్రారంభించి, అనంతరం జగిత్యాల జిల్లా వీర్నపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా, జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన ఆకుతోట వెంకన్నకు గురువారం ధర్మారంలో ఘన సన్మానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ దేవి జనార్ధన్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగం, ద్యాగటి కొమురయ్యతో పాటు ధర్మారం మండలానికి చెందిన చిన్ననాటి మిత్రులు కలిసి వెంకన్నను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుతోట వెంకన్న మాట్లాడుతూ, ధర్మారం మండలంలో సుమారు ఐదేళ్లపాటు విధులు నిర్వహించడం, మొత్తం 45 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. పదవీ విరమణ అనంతరం చిన్ననాటి మిత్రులు తనను ఘనంగా సన్మానించడం జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకమని భావోద్వేగంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు నారా సురేందర్,వెన్నెల బాల్ రెడ్డి, బీజేపీ నాయకులు కర్రే లక్ష్మణ్, కొత్తపల్లి స్వామి, గుమ్మడి లచ్చయ్య,బైకాని కుమార్‌తో పాటు పలువురు స్నేహితులు, పాల్గొన్నారు.

## బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..అమృత్ 2.0 పథకం కింద రూ.2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

...జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా చెరువును తీర్చిదిద్దాలిలి

...పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూలై-02 ప్రజా జ్యోతి;అమృత్ 2.0 పథకం కింద పెద్దపల్లి పట్టణంలోని బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేస్తూ, జిల్లా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విహార కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పెద్దపల్లి మున్సిపాలిటీ 1వ వార్డులోని బంధంపల్లి చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, చేపడుతున్న పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమృత్ 2.0 పథకం కింద రూ. 2.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. చెరువు పరిసరాలను ప్రజలు సేదతీరే విధంగా అందంగా తీర్చిదిద్దడంతో పాటు, మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతినగర్ వైపు నుంచి సందర్శకులు సులభంగా చేరుకునేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, అవసరమైతే అదనపు నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులు, నడక మార్గాలు, విశ్రాంతి సదుపాయాలు తదితర మౌలిక వసతులను సమకూర్చాలని సూచించారు. పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, నూగిళ్ల మల్లయ్య,రెవెన్యూ డివిజనల్ అధికారి బి. గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, 1 వ వార్డు కౌన్సిలర్ శైలజ సుధాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ పిల్లలకు ఉచిత ఉపకరణాలు పంపిణీ



తిమ్మాపూర్ జూలై 2 ( ప్రజా జ్యోతి ) :- కరీంనగర్ జిల్లా భవిత కేంద్రం నందు గురువారం జిల్లావ్యాప్తంగా ఉండేటువంటి నిర్ధారించిన దివ్యాంగ పిల్లలకు ప్రశాంత్ రెడ్డి జిల్లా విద్యాధికారి కరీంనగర్ చేతుల మీదులుగా పంపిణీ చేశారు, తిమ్మాపూర్ మండలం నుండి పదిహేను మంది దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ చేశారని తిమ్మాపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ ఐ ఈ ఆర్ పి రాపర్తి గణేష్, దివ్యాంగ పిల్లలు వారి యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో. విద్యార్థులకు. డ్రెస్సులు. బాలామృత .ప్యాకెట్లు పంపిణీ.

– సర్పంచ్ పోచా ల.శైలజ. సదానందం.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 2 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మీర్జంపేట్ గ్రామంలో. గల అంగన్వాడి కేంద్రంలో గల .విద్యార్థులకు డ్రెస్ .బాలమురత .ప్యాకెట్లను. సర్పంచ్ పోచల శైలజ. సదానందం గౌడులు. గురువారం రోజున అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ హేమలత .ఆయా ఉమా మహేష్ .తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడితో బాలుడికి గాయాలు



ఎల్లారెడ్డిపేట జూలై 2 (ప్రజా జ్యోతి )ఎల్లారెడ్డిపేట మండలంలోని సేవాలాల్ గ్రామ పంచాయతీకి చెందిన బానోత్ రవి కుమారుడు మనోజ్ నాలుగు సంవత్సరాల బాలుడు ఇంటి ఆరు బయట ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా వీధి కుక్కల వచ్చే దాడి జరిగింది దాడిలో గాయపడిన బాలుని ఎల్లారెడ్డిపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బాలుడికి చికిత్స అందిస్తున్నారు.

# రుణాల లక్ష్యం చేరాలి.. ఉపాధికి చేయుతనివ్వాలి

- ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని ఏర్పాటు కావాలి
- వ్యవసాయం, విద్య, పరిశ్రమల ఏర్పాటు, గృహ నిర్మాణ లక్ష్యం చేరుకోవాలి
- అసంఘటిత రంగాలవారికి ప్రభుత్వ బీమాలో నమోదు తప్పనిసరిగా చేయించాలి
- అన్ని రెవెన్యూ గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు అందించాలి
- డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్

డీ.సీ.సీ, డీ.ఎల్.ఆర్.సీ సమావేశం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధిజూలై - 02 (ప్రజాజ్యోతి)** జిల్లాలోని అన్ని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని, ఉపాధి రంగానికి చేయుతను ఇవ్వాలని డిస్ట్రిక్ట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ఆర్ సీ)బ్యాంకర్ల సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ముందుగా వ్యవసాయ, గృహ, విద్య రుణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలు, మహిళా సంఘాలకు రుణాల పంపిణీ, పీఎంఈజీపీ,పీఎంఎఫ్ఎంఈ, స్వానిధి, శ్రీ నిధి, అమలు, పురోగతి, వివిధ రంగాల అసంఘటిత కార్మికులకు బీమాపై బ్యాంకుల వారీగా సమీక్ష చేశారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేశారు. 2026- 27 వ్యవసాయ, అనుబంధ రంగాల రుణ లక్ష్యం రూ. 3262 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు రూ. 618 కోట్లు, విద్యా, గృహ, ఇతర రంగాలకు కలిపి రూ. 148 కోట్లు ఆయా రంగాలకు కలిపి మొత్తం రూ. 4029 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలోని బ్యాంకులు తమకు కేటాయించిన లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. వ్యవసాయ, విద్య, స్వయం ఉపాధి రుణాలు 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇండ్ల నిర్మాణాలకు రుణం ఇవ్వాలని ఆదేశించారు. ఆర్ సేఠీ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ, డ్రైవింగ్, మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. శిక్షణ పూర్తి అయిన వారు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని ఆదేశించారు.

**బ్యాంకింగ్ కరస్పాండెంట్స్ సేవలు..**

జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రావాలని సూచించారు. బ్యాంకింగ్ కరస్పాండెంట్స్



సేవలు విస్తృతంగా అందించాలని ఆదేశించారు.

**పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలి**

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, వస్త్ర పరిశ్రమ, అనుబంధ రంగాల కార్మికులు, మత్స్య ఇతర అసంఘటిత రంగ కార్మికులకు అతి తక్కువ ధరలో అందుబాటులో ఉన్న భీమా సదుపాయం కల్పించాలని ఆదేశించారు. పీఎంఎస్ బీవై, పీఎంజేజేబీవై భీమా అందించాలని సూచించారు. బ్యాంక్ లలో అందించే సేవలపై వినియోగదారులకు కల్పించాలని, ఆర్థిక అక్షరాస్యత, ఆర్థిక మోసాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. 1930 / 1945 టోల్ ఫ్రీ నంబర్ పై వివరించాలని పేర్కొన్నారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి**

జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఉందని, మరో రెండు యూనిట్లు ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని పిలుపు నిచ్చారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మెప్మా, మత్స్య శాఖ ఇతర శాఖలు నాబార్డ్ వద్ద అందుబాటులో ఉన్న ఉపాధి, శిక్షణ సంబంధిత పథకాలు సద్వినియోగం చేసుకునేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి, పరిశ్రమల ఏర్పాటు కు రుణాలు బ్యాంకర్లు లక్ష్యం మేరకు ఇవ్వాలని సూచించారు. జిల్లా ఆర్థిక వృద్ధికి, స్వయం ఉపాధి, ఉపాధి అవకాశాల కల్పనకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమావేశంలో ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, ఆర్బీఐ ఏజీఎం గోరేఖర్, నాబార్డ్ డీ డీ ఎం దిలీప్, లీడ్ బ్యాంక్ రీజినల్ హెడ్ నటరాజ్, ఎస్ బీ ఐ ఆర్ ఎం పద్మజ, టీ జీ బీ ఆర్ ఎం రాజా నరేంద్ర, ఆయా బ్యాంకుల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి పథకం కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం...

**- తులం బంగారం హామీ ఏమైంది?**

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, జూలై02 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే మహోన్నత సంకల్పంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి పథకం తెలంగాణలో వేలాది కుటుంబాలకు అండగా నిలిచిందన్నారు. అదే విధంగా కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రైతుబంధు, రైతుబీమా వంటి సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శప్రాయమైన సంక్షేమ పాలన అందించిందని పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను మాత్రం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రతి కళ్యాణలక్ష్మి లబ్ధిదారుకు చెక్కుతో పాటు తులం బంగారం అందిస్తామని ఘనంగా ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలను నమ్మించి ఓట్లు పొందడం, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను



గాలికొదిలేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మండిపడ్డారు. రాష్ట్ర రైతాంగం ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా కొరతతో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి నిరీక్షిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని తక్షణమే అమలు చేయాలని, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ప్రకటించిన తులం బంగారాన్ని వెంటనే అందించాలని, రైతులకు యూరియా కొరత లేకుండా చూడడంతో పాటు రైతాంగ సమస్యల పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించకపోవడం, విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం

...పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

...పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల రికార్డులు అప్పగించడంలో నిర్లక్ష్యం



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-02 ప్రజా జ్యోతి;**

పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఎస్.డి. అమ్జద్ పాషాను సస్పెండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామపంచాయతీ, పెద్దపల్లి మండలం కాపులపల్లి గ్రామపంచాయతీలలో విధులు నిర్వహించిన సమయంలో సంబంధిత గ్రామపంచాయతీల రికార్డులను ఇప్పటివరకు అప్పగించకపోవడంతో పాటు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించినట్లు మండల పంచాయతీ అధికారులు నివేదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయమై పలుమార్లు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఫోన్ ద్వారా మూడు రోజుల గడువు ఇచ్చి పందిల్ల, కాపులపల్లి గ్రామపంచాయతీల పూర్తి రికార్డులను అప్పగించాలని ఆదేశించినప్పటికీ, సంబంధిత పంచాయతీ కార్యదర్శి స్పందించలేదని, ఎలాంటి వివరణ కూడా సమర్పించలేదని పేర్కొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డులను అప్పగించకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించకపోవడం, విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై శాఖాపరమైన చర్యలు ప్రారంభించినట్లు కలెక్టర్ వెల్లడించారు. అందుబాటులో ఉన్న నివేదికలు, సాక్ష్యాధారాల పరిశీలన అనంతరం ఎస్.డి. అమ్జద్ పాషాను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శి ప్రధాన కార్యాలయంగా పాలకుర్తి మండలం జయ్యారం గ్రామపంచాయతీ నిర్ణయించినట్లు, జిల్లా పంచాయతీ అధికారి ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వీడరాదని, నిబంధనల ప్రకారం సబ్సిస్టెన్స్ అలవెన్స్ (జీవనభృతి) చెల్లించబడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## రైతు వేదికలో పత్తి విత్తనాల పంపిణీ



**చొప్పదండి, జూలై 2 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి రైతు వేదిక లో గురువారం రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూమిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ కపాస్ కాంతి 2026-27 పథకం క్రింద వానాకాలం పంటకు విత్తనాల పంపిణీ చేసినట్లు వివరించారు. అధిక సాంద్రత పత్తి సాగు విధానంపై అవగాహన కల్పించారు. పత్తి పంట సాధారణ సాగు విధానంలో వచ్చే దిగుబడి కన్నా 30 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. పత్తి కాయలన్నీ ఒకేసారి పగలడం జరుగుతుంది కాబట్టి డిసెంబర్ నెల వరకు పూర్తి కాతను ఏరుకోవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ డి ఏ ప్రియదర్శిని, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, పిఎసిఎస్ ఛైర్మన్ వెల్మ మల్లారెడ్డి, ఏవో మమత ఏ ఈ ఓ లు రమ్యజ్యోస్న, కవిత, సంపత్, యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుల కోసం యూనియన్ బ్యాంక్ వద్ద రైతులు, ఖాతాదారుల పడిగాపులు




**కొనరావుపేట,జూలై.2(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌లో నగదు కొరత కారణంగా రైతులు, ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే బ్యాంకు ఎదుట బారులు తీరిన ప్రజలు గంటల తరబడి వేచి చూసినా, అందరికీ నగదు అందలేదు. గత కొన్ని రోజులుగా బ్యాంకులో తగినంత నగదు లేకపోవడంతో నేడు డబ్బులు అందుతాయనే ఆశతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో బ్యాంకుకు చేరుకున్నారు. ఇదే సమయంలో రైతు భరోసా, సామాజిక పెన్షన్ల నగదు జమ కావడంతో నగదు ఉపసంహరణ కోసం రద్దీ మరింత పెరిగింది. అయితే నగదు పరిమితంగా ఉండటంతో పలువురు ఖాతాదారులు నిరాశతో వెనుదిరిగారు. వ్యవసాయ పనులు, కుటుంబ అవసరాలు, వైద్య ఖర్చుల కోసం నగదు అవసరమైన సమయంలో బ్యాంకులో డబ్బులు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంక్‌లో తగినంత నగదు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఖాతాదారులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం, సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని రైతులు, ఖాతాదారులు విజ్ఞప్తి చేశారు.

# పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

**- మైనర్‌ను మోసం చేసిన ఆటో డ్రైవర్‌కు రిమాండ్**

**- నిందితుడి పై గతంలోనూ పోక్సో కేసు నమోదు**




**కరీంనగర్ క్రైం,జులై 02,ప్రజాజ్యోతి:** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో పరారీలో ఉన్న నిందితుడిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. రూరల్ ఏసీపీ విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూర్ మండలం జగ్గాయపల్లి గ్రామానికి చెందిన గనుకుండ్ల మురళీకృష్ణ అనే ఆటో డ్రైవర్ గత రెండేళ్లుగా బాధిత బాలికను పాఠశాల,కళాశాలకు ఆటోలో తీసుకెళ్తూ పరిచయం పెంచుకున్నాడు. తనకు వివాహం కాలేదని,ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు లైంగికంగా దాడికి చేసినట్లు బాలిక ఫిర్యాదులో పేర్కొంది. నిందితుడికి ఇప్పటికే వివాహమై ఒక కుమార్తె ఉన్న విషయం తెలుసుకున్న బాధితురాలు అతనికి దూరంగా ఉండగా,ఈ నెల 29న ఆమె గ్రామానికి వెళ్లిన నిందితుడు బలవంతంగా మోటార్‌సైకిల్‌పై ఎక్కించుకుని జనసంచారం లేని ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ పర్యవేక్షణలో సీఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం గాలింపు నిర్వహించి మమ్మకల్ శివారులోని ఓ పెట్రోల్ బంక్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుంది. విచారణలో నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి ఘటనలో ఉపయోగించిన మోటార్‌సైకిల్,మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని అనంతరం న్యాయస్థానంలో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. రిమాండ్ నివేదికలో నిందితుడిపై గతంలో నమోదైన వరకట్న వేధింపుల కేసుతో పాటు కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన మరో పోక్సో కేసు వివరాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులను రవాణా చేసే డ్రైవర్లపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల పట్ల అసభ్యంగా లేదా చట్టవిరుద్ధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

## ముత్తారం వార్డు సభ్యురాలి ఇంటి ముందు పసుపు, కుంకుమ, బొమ్మలు..

**- మూఢనమ్మకాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్న దుండగుల చర్య..**

**కంప్యూటర్ కాలంలో మూఢనమ్మకాల వింత చేష్టలు..**



**ముత్తారం జూలై 02 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని 6వ వార్డు సభ్యురాలు మల్యాల లక్ష్మి ఇంటి ముందు గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేయడం తీవ్ర కలకలం రేపింది. ఇంటి ప్రవేశ ద్వారం వద్ద బొమ్మలతో పసుపు, కుంకుమ, నిమ్మకాయలు ఉంచడంతో కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గత ఆదివారం కూడా ఇదే తరహాలో తమ ఇంటి ముందు నిమ్మకాయలు ఉంచారని బాధితులు తెలిపారు. వరుస ఘటనలతో తమను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతోనే, గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యలకు పాల్పడుతున్నారని వార్డు సభ్యురాలి భర్త మల్యాల దేవేందర్ ఆరోపించారు. ఈ అమానుష ఘటనపై స్థానికులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు వెంటనే లోతైన విచారణ జరిపి, బాధ్యులను గుర్తించి వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## రజకుల ఆరాధ్య దైవమైన మడేలయ్య స్వామి బోనాల పండుగ..





**ముత్తారం జులై. 02 ప్రజా జ్యోతి** మండలంలోని ఒడేడు గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్యదైవమైన మడేలయ్య బోనాల పండుగను గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గ్రామంలోని రజకులు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుపుకునే బోనాల పండుగను డప్పుచప్పుళ్లతో అత్యంత భక్తిశ్రద్ధలతో మండేలయ్య స్వామికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రజకుల సంఘం పెద్దలైన నిమ్మల రాజయ్య, సోమారపు రాజయ్య(పులి) ప్రత్యేక సహకారంతో కులస్తులందరూ కలిసికట్టుగా ఈ బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా రజక కులస్తులు, జరుపుకునే ఈ బోనాల పండుగ ఎంతో శుభదాయకంగా ఉందన్నారు. మడేల్ అయ్యా స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్, సిరికొండ వేణు, కుల సంఘం ప్రతినిధులు మరియు రజాక్ కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదానం చేసినా బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్



మెట్‌పల్లి, జూలై 2, ప్రజా జ్యోతి: అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఓ మహిళ ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన బ్యాంక్ మేనేజర్ నీరటి అరుణ్ కుమార్ సేవాభావాన్ని పలువురు అభినందించారు. మెట్ పల్లి పట్టణంలోని సురక్ష హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లక్ష్మి అనే మహిళకు అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో రక్తదాత కోసం వెతుకుతున్న బాధిత కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు. సమాచారం అందుకున్న సామాజిక సేవకుడు, ఇంద్రసేన యూత్ సభ్యుడు, వెల్లుల్ల ఐసీఐసీఐ బ్యాంక్ మేనేజర్ నీరటి అరుణ్ కుమార్ వెంటనే స్పందించి, తన విధులను పక్కనపెట్టి బ్యాంక్ నుంచి నేరుగా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. ఆయన సకాలంలో స్పందించడంతో బాధితురాలికి అవసరమైన రక్తం అందుబాటులోకి వచ్చి చికిత్స కొనసాగించేందుకు వీలైంది. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేసిన నీరటి అరుణ్ కుమార్ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, సురక్ష హాస్పిటల్ డాక్టర్ రమేష్ రెడ్డి, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, ఇంద్రసేన యూత్ సభ్యులు, బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం మహాదానమని, ప్రతి ఆరోగ్యవంతుడు అవసరమైన సమయంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# అమృత్ 2.0 పనుల్లో జాప్యంపై అడిషనల్ కలెక్టర్ అసంతృప్తి

**– నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

రాయికల్, జూలై 02 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాలిటీలో అమృత్ 2.0 పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ బి. రాజగౌడ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఆయన, చిల్డ్రన్స్ పార్కును సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. పార్కు అభివృద్ధి పనులు నిర్దేశిత వేగంతో కొనసాగకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన అడిషనల్ కలెక్టర్, పనులు ఆలస్యం చేసిన సంబంధిత కాంట్రాక్టర్‌కు వెంటనే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రాయికల్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, పట్టణంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష



నిర్వహించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు, లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకుని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పట్టణ ప్రజలు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ప్రారంభించిన ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్:

మేడిపల్లి జూన్ 2 ప్రజా జ్యోతి జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గ్రామ సర్పంచ్ తొగిరి రాజమణి– లక్ష్మీపతి, ఉప సర్పంచ్ లతిక– తిరుపతి, వార్డు సభ్యులు బండ్ల నరేష్, మునుగూరి లింగయ్య, నలువాల భూమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి, నాయకులు రాచర్ల హనుమాండ్లు, ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, పోదేటి దిలీప్, గాజుల శ్రీనివాస్, తోట రాజా రామ్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గురువారం రోజు ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్ చేతుల మీదుగా గ్రామంలోని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తొగిరి రాజమణి –లక్ష్మీపతి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలు గాజుల శేఖర్ 30000/- లు, తెడ్డు గంగాధర్ హనుమంతు30000/- లు, అల్లె రవీందర్ 20000/- లు, వన్నెల శ్రీనివాస్ 15000/- లు, పోగేటి దిలీప్ 15000/- లు, నిమ్మల రాజేందర్ 15000/- లు, పోగేటి కైలాసం 15000 /- లు, దాసరి దేవయ్య 10000 /- లు, ఆర్థిక సహకారాలతో గ్రామానికి నేడు రక్షణ వలయంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నామని, సీసీ కెమెరాలు గ్రామ రక్షణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉపయోగపడతాయని అన్నారు. ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం



దయాకర్ మాట్లాడుతూ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉంటూ నిరంతరం సమాజ శ్రేయస్సును కోరే మా పాత్రికేయ మిత్రుల విలువలను గుర్తించి మాచే సీసీ కెమెరాలు ప్రారంభింపజేసిన గ్రామ సర్పంచ్ తొగిరి రాజమణి– లక్ష్మీపతి, ఉప సర్పంచ్ లతిక, పాలకవర్గానికి పాత్రికేయ మిత్రుల అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు బండ్ల కిషన్, పుప్పాల రామ్ రెడ్డి, చింత కింది లక్ష్మీపతి, మామిడి ఆంజనేయులు, నీలగిరి ప్రవీణ్ రావు, జంగిలి గంగ నరసయ్య, అశోక్, ఎండి రఫీ, ఎండి రహీం, అనిల్, సాయి, మాదం మహేష్, కుందారపు ప్రభాకర్ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సింగారావుపేట రూ.32 లక్షలలి లిఅభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన



రాయికల్, జూలై 02 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం సింగారావుపేట గ్రామంలో రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు. రూ. 12 లక్షలతో నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవనం, రూ. 10 లక్షలతో మహిళా సమాఖ్య భవనం, రూ. 10 లక్షలతో సీసీ డ్రైనేజీ పనులకు భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన మారంపల్లి మహేష్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి చీరను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బర్కాం జయ కృష్ణమూర్తి, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉప సర్పంచ్ గంగాధర్, ఎంపీఓ సుష్మ, ఏఈ ప్రసాద్, సీడీపీఓ జయప్రద, మాజీ సర్పంచ్ రమణరావు, గాజర్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ సంధ్యారాణి, సురేందర్ నాయక్, రవీందర్ రావు, కోల శ్రీనివాస్, మహేందర్, గన్నె రాజరెడ్డి, రమేష్, మండల సర్పంచులు, మహిళలు, నాయకులు, యువత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట –– అంగన్వాడి బాటలో చిన్నారులకు యూనిఫాంల పంపిణ



రాయికల్, జూలై 02 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం వడ్డెర కాలనీ (శివాజీ నగర్) గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం నిర్వహించిన 'అమ్మ మాట –– అంగన్వాడి బాట' కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడి విద్య చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. చిన్నారులు ఆటపాటలతో పాటు ప్రాథమిక విద్యను అలవర్చుకో వడానికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. చిన్న వయస్సులోనే ప్రైవేట్ పాఠశాలల్లో అధిక విద్యా భారం పడడం వల్ల పిల్లల సహజ ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అమీర్, వార్డు సభ్యులు మాధురి మురళి, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.